TIMES OF VARTHA (25-01-2025)MADKA_times of varha main (13-2).qxd 1/25/2025 6:53 AM Page 1

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : మంఖాల దాసు
www.timesofvartha.com

తెలంగాణ శనివారం, 25 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 169 పేజీలు 08 వెల : 6/-

## కాంగ్రెస్ అంటేనే ప్రజా సంక్షేమం

**మంత్రి సీతక్క**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ అంటేనే ప్రజా సంక్షేమం అని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా మల్లంపల్లి బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. రాబోయే బడ్జెట్‌లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వివరించారు. "గత పదేళ్లలో ఎంత మందికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వచ్చాయో ప్రజలు ఆలోచించుకోవాలి. భారాస నేతలు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇళ్లు లేని వాళ్లకే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాం" అని మంత్రి వివరించారు.



## మసకబారుతున్న ఐటీ హబ్‌లు

**కాంగ్రెస్ పాలనలో బిల్లులు కూడా కట్టలేని దుస్థితి**

**మా మీది కోపం యువత మీద ఎందుకన్న కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పుణ్య మా అని రాష్ట్రంలో ఐటీ హబ్‌లు ఒకొక్కటి పట్టా లు తప్పుతున్నాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేద న వ్యక్తంచేశారు. కొత్త కంపెనీల రాక దేవుడెరుగు.. ఉన్న కంపె నీలు పోకుండా చూడాలని ఎక్స్ వేదికగా సర్కార్‌కు సూచించారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని ద్వితీయశ్రేణి నగరాలకూ ఐటీ రంగాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో 8 ఐటీ హబ్‌లను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఐటీ హబ్‌ల పరిస్థితి బాగలేదని ఆవేదన వ్యక్తంచేశారు.



8లో..





## మూసీ ప్రక్షాళనకు సహకరించండి

**కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్‌లోని మూసీనది ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, కేంద్రం నుంచి నిధులు ఇప్పించి సహకరించాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కోరారు. శుక్రవారం కరీంనగర్‌లో స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు వరంగల్, కరీంనగర్, ఖమ్మం నగరాల్లో 65 లక్షల మంది, రాష్ట్రవ్యాప్తంగా 81.60 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం నుంచి ఇళ్లను మంజూరు చేయించుకోలేకపోయిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద తెలంగాణకు 8 శాతం ఇళ్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం 0.7% మాత్రమే వచ్చాయన్నారు. రాష్ట్రానికి రావాల్సిన 8్న ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్‌లో యూపీఏ ప్రభుత్వం 68 కిలోమీటర్ల మెట్రో రైలు మార్గాన్ని ఏర్పాటు చేసిందని,

మిగతా 7లో..

## 20లక్షల ఇండ్లు ఇవ్వండి..

- మెట్రో ఫేజ్-2ను జాయింట్‌వెంచర్‌గా చేపట్టాలి
- మూసీకి రూ.10వేల కోట్లు ఇవ్వండి
- హైదరాబాద్, వరంగల్ డ్రయినేజీ స్కీంలకు కూడా..
- కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి
- పీఎం కుసుమ్ కింద లక్ష సోలార్ పంపులు కేటాయించండి : డిప్యూటీ సీఎం ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎమ్‌ఏవై-అర్బన్) రెండో విడతలో రాష్ట్రానికి 20 లక్షల ఇండ్లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో 8 శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని గుర్తుచేశారు. శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్రమంత్రి రాష్ట్రంలో తమ శాఖకు సంబంధించిన పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. దీనిలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవసరాలను సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. పీఎమ్‌ఏవై రెండో దశలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సమాచారం, ప్రణాళికతో సిద్ధంగా ఉన్నందున 20 లక్షల ఇండ్లు కేటాయించాలని కోరారు. దేశంలో మహానగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోలిస్తే హైదరాబాద్‌లో మెట్రోరైల్ కనెక్టివిటీ తక్కువగా ఉన్నదనీ, అందువల్ల మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామనీ, దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్య ప్రాజెక్టుగా గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా కారిడార్ల వివరాలను కేంద్రమంత్రికి వివరించారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌లు కూడా పూర్తయ్యాయనీ, రూ.24,269 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశామన్నారు. అలాగే మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలనీ, మూసీలో మురుగునీరు చేరకుండా నదికి ఇరువైపులా 55 కిలోమీటర్ల (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10వేల కోట్ల నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే హైదరాబాద్ నగరంతో పాటు సమీపంలోని 27 పట్టణ పురపాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామనీ, అమృత్ సిటీ ప్రాజెక్టుల్లో భాగంగా వాటికి కూడా ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధి కోసం మాస్టర్‌ప్లాన్‌ను నోటిఫై చేశామనీ, ఇక్కడ రూ.41.70 కోట్లతో భూగర్భ డ్రయినేజీ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వాలని కోరారు. సమీక్షా సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పీఎమ్ కుసుమ్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రానికి లక్ష సౌర పంపుసెట్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల సాగుభూములకు ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. అలాగే పీఎం కుసుమ్ -సీఎఫ్ఎల్ఎస్ కాంపొనెంట్ కింద 2,500 మెగావాట్లను కేటాయించాలని కూడా కోరారు.


మిగతా 7లో..

## హరీశ్‌వి దగుల్బాజీ మాటలు

- ప్రతిపాదనల్లోనే గోదావరి-బనకచర్ల అనుసంధానం
- ఏపీ నీరు తరలిస్తోందంటూ హరీశ్ అసత్య ప్రచారం: ఉత్తమ్
- గోదావరి-బనకచర్ల లింక్‌ను అడ్డుకోవాలని కేంద్రానికి లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'గోదావరి-బనకచ ర్ల అనుసంధానం.. ప్రతిపాదన మాత్రమే. ప్రాజెక్టు పూర్తికావడం కాదు కదా.. డీపీఆర్ కూడా తయారు కాలేదు. చుక్క నీరు పోలేదు. రూ.80 వేల కోట్ల వ్యయంతో మూడు భాగాలుగా ప్రాజెక్టును ప్రతిపాదించారు. నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. దీనికే ప్రాజెక్టు పూర్తయినట్లు అబద్ధాలు చెబితే ఎలా..? హరీశ్‌రావు దగుల్బాజీ మాటలు మాట్లాడుతున్నారు' అని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మండిపడ్డారు. గోదావరి-బనకచర్ల అనుసంధానంతో 200 టీఎంసీలను ఏపీ తరలించుకుపోతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ శుక్రవారం సచివాలయంలో ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల అనుసం ధానానికి అనుమతి ఇవ్వరాదని కేంద్రానికి తాము ఇప్పటికే లేఖలు రాశామని తెలిపారు. గోదావరి జలాల్లో తెలంగాణ ప్రయోజనాలను కాపాడతామని చెప్పారు. కేసీఆర్, హరీశ్ అసమర్థత, అహంకారం వల్లే కృష్ణా జలాల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగిందని మండిపడ్డారు. పాలమూరులో రూ.27,500 కోట్లు, సీతారామలో రూ.7 వేల కోట్లు పెట్టినా ఒక్క ఎకరం తడవలేదని ధ్వజమెత్తారు. కాగా, బచావత్ ట్రిబ్యునల్ తీర్పుకు, ఆంధ్రప్రదేశ్



పునర్వ్యవస్థీకరణ చట్టానికి వ్యతిరేకంగా గోదావరి-బనకచర్ల అనుసంధానాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిందని.. ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు మంత్రి ఉత్తమ్‌లేఖ రాశారు. రూ.80,112 కోట్ల వ్యయంతో పోలవరం నుంచి 200 టీఎంసీలను తరలించేలా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారని, 150 టీఎంసీలతో గుంటూరు జిల్లాలోని బొల్లాపల్లిలో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం అనుమతులు పొందలేదని తెలిపారు.

మిగతా 7లో..





7లో..

## సిఐడికి కిడ్నీ రాకెట్ కేసు

**మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం**

**కేసు పూర్వాపరాలను సమీక్షించిన మంత్రి**

**తమిళనాడు, కేరళ, కర్ణాటక ప్రభుత్వాలకు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచన**

### కాంగ్రెస్ పాలనలోనే
## రికార్డు పెట్టుబడులు



- బిఆర్‌ఎస్ పాలనలో, కాంగ్రెస్ హయాంలో వచ్చిన పెట్టుబడులపై చర్చకు సిద్ధమా?
- తెలంగాణ రైజింగ్ విజన్ ఓ గేమ్ ఛేంజర్.. పిసిసి సారథి మహేశ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పెట్టుబడులు రావాలంటే కాం గ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని దావోస్ వేదికగా మరోసారి ఇది రుజువైందని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వచ్చిన పెట్టుబడులు ఏడాది కాం గ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన పెట్టుబడులపై చర్చకు బిఆర్ఎస్ సిద్ధ మా? అని ఆయన సవాల్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకు న్న 'తెలంగాణ రైజింగ్ 2025 విజన్'

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
25-01-2025


## స్నేహ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం స్నేహ సొసైటీ నిర్వహణ బృందాన్ని కలెక్టర్ అభినందించారు. దివ్యాంగుల మధ్య వారు చేస్తున్న సేవలను పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, దివ్యాంగ వాలబాలికలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టడంలో సమన్వయంతో పనిచేయాలి

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త .. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నాగరికత పెరుగుతున్నప్పటికీ రోజు రోజుకు బాల్య వివాహాలు పలుచోట్లలో జరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని భేటీ భచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి న్యూ అంబేద్కర్ భవన్ వరకు విద్యార్థినిలచే ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి తదుపరి న్యూ అంబేద్కర్ భవనములో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా హాజరై ఆడపిల్లలు మహిళలు అంటే గతంలో చిన్న చూపు చూసే వారని, ప్రస్తుతం ప్రభుత్వాలు ఆడపిల్లలు మహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రారంభించడం వల్ల అంట్లు తోమే స్థాయి నుంచి అంతరిక్షానికి వెళ్ళే స్థాయి వరకు ఎదిగారని, బాల్య వివాహాలు అరికట్టడంలో ఇంకా ఎక్కువ సమన్వయంతో పని చేయాలని అన్నారు. నగర మేయర్ దండు నీతూ కిరణ్ మేడమ్ మాట్లాడుతూ ఆడపిల్లలు మహిళలు ఎదగడానికి కుటుంబ సభ్యుల సహకారం చాలా అవసరం అని అన్నారు. మహిళా కమిషన్ మెంబర్ సుదాం లక్ష్మీ మాట్లాడుతూ పిల్లలకు సెల్ ఫోన్ లో నుంచి దూరంగా ఉంచాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి యస్. కే. రసూల్ బి మాట్లాడుతూ యునిసెఫ్ నివేదిక ప్రకారం 18 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలకు 40% పెళ్ళిళ్ళు జరుగుతున్నాయని, 15 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలకు 12 % పెళ్ళిళ్ళు జరుగుతున్నాయని, 25 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలకు 30% మాత్రమే పెళ్ళిళ్ళు జరుగుతున్న ఈ పరిస్థితిని పెంచాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ ఆరోగ్య శాఖా వారి ఆద్వర్యములో లింగ నిర్ధారణ పరీక్షలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమములో అల్ ఇండియా రేడియో, డిడి మోహన్ దాస్, జిఈసిట భాగ్యలక్ష్మి, డిఎంసి మాధవి, సిడిపివోలు, సూపర్ వైజర్, వెంకటేశ్వర్ హెల్త్ డిపార్ట్మెంట్, డిహెచ్ ఈ డబ్ల్యూ డీఎంసీ స్వప్న, సౌమ్య, పుష్ప, కవిత, ఆదిత్య, ఉదయ్, డిసిపిట చైతన్య, ఐసిపి యస సిబ్బంది, సఖి, పోషణ్ అభియాన్ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభములో జెడ్ పి హెచ్ సి మల్లారం, మానవతా సదన్, విజయ్ పబ్లిక్ స్కూల్, మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థినిలు ఆడపిల్లల, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై అన్యాయాలపై చేసిన సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఆకర్షణగా కనువిందు చేశాయి.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమలు పథకాలు అర్హులకు అందజేయాలని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వరదయ్య అన్నారు.రాష్ట్ర వ్యాప్తం గా జరుగుతున్న గ్రామ సభల్లో ప్రజలు తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నారు. అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు వస్తున్నాయ ని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక అధికారుల ప్రమేయం లేకుండా జిల్లా స్థాయిలో పరిశీ లించి లబ్ధిదారుల ఎంపిక చేయడం పట్ల అనర్హులకు చోటు దక్కిందని అన్నారు.గ్రామ సభల్లో ప్రజలు అధికారులను నిలదీస్తుంటే మళ్ళీ దరఖాస్తులు పెట్టుకోండి అని చెప్పి అధికారులు తప్పించుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కో వాల్సి వస్తుందని హెచ్చరించారు. జాబ్కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఆత్మీయ భరోసా అందించాలని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రభుత్వం ద్వారా అందజేసే సంక్షేమ పథకాలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. నిజామాబాద్ నగరంలోని 28వ డివిజన్ గాజుల్ పేట ప్రజా పాలన వార్డ్ సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గనికి సంవత్సరానికి 3500 ఇండ్లు ఇస్తామని, మొదటి విడుత కింద జాగా ఉన్న లబ్దిదారులకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు. డివిజన్ల వారిగా జరిగే లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన జాబితాలో అవకతోవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని వాటిని వార్డు సభలో అధికారులు, కమిటీ సభ్యులు సరి చేయాలనీ, అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పార్టీలకు అతితంగా ప్రజలకు అందించాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో గత పదేళ్ల నుంచి ఒక్క ఇండ్లు కూడా అర్హులైన వారికీ చెందాలేదని రాష్ట్ర ప్రభుత్వం 3500 ఇండ్లతో పాటు మరో 3500 ఇండ్లు కేటాయించి జాగా లేని వాళ్లకు ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

### కొత్త రేషన్ కార్డు :

గత ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్ కార్డు లేక చాలా మంది గరిబోళ్ళు సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయాలనీ సూచించారు. గత ప్రభుత్వం మాదిరిగా పేరుకు మాత్రమే పథకాలు ప్రవేశపెట్టకుండా త్వరత గతిన లబ్దిదారుల అందరికి సంక్షేమ ఫలాలు అందించలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం లాగే ప్రజలను మభ్యపెట్టాలానే ఉద్దేశంతో కేవలం లబ్దిదారుల ఎంపిక జాబితాకే పరిమితం చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయాలనుకుంటే ప్రజల తరుపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, స్థానిక కార్పొరేటర్ ఇల్లేందుల మమత, ప్రభాకర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విదేశీ పర్యాటనను విజయవంతంగా పూర్తిచేసి పెట్టుబడులు, ఉద్యోగాలతో తిరిగి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున మధ్యాహ్నం విదేశీ పర్యాటనను విజయవంతంగా ముగించుకొని 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, 49,550 ఉద్యోగాలతో తిరిగి వచ్చిన ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన అభినందనలు తెలియజేశారు.

## ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి బెజగం సుజాత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఐదవ రోజు టీవీ ఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ విద్యుత్ సర్కిల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలను ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, అధ్యక్షురాలు అనిత దండలు వేసి ప్రారంభించారు. దీక్షను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఆర్టిజన్స్ ను వెంటనే కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వము ఆర్టిజన్స్ ని రెగ్యులర్ చేస్తామని చెప్పి రెగ్యులర్ చేయకుండా ఆర్టిజన్స్ కి మోసం చేసిందని, ఆర్టిజన్స్ ని విద్యార్హతలను బట్టి కన్వెన్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు, ఉపముఖ్యమంత్రికి ఆర్టిజెన్సీ కన్వర్షన్ చేయాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. కనుక ఈ ప్రభుత్వము ఆర్టిజన్స్ విద్యుత్ సంస్థలలో గత 15, 20 సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న వీరిని కన్వెన్షన్ చేసి వారి న్యాయమైన కోరికల్ని నెరవేర్చే విధంగా ప్రభుత్వం ఆలోచించి వారిని కన్వెన్షన్ చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కమిటీ సభ్యురాలు మాధవి, జేఏసీ చైర్మన్ సుజాయిత్ అలీ, కన్వీనర్ బట్టు గంగాధర్, రవి కిరణ్, మురళి, థామస్, సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఐజీడీ సేవలు అభినందనీయం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వర్ని మండలం జాలాల్పూర్, జకోర్, డిచ్పల్లి మండలం మెంట్రాజ్పల్లి గ్రామాల్లో ఐజీడీ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్) సొసైటీ ఆధ్వర్యంలో కలజాత కార్యక్రమం ద్వారా ఆరోగ్య అవగాహన కల్పించారు. అయోడిన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా జరిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. సమతుల్య ఆహారం అనేది చురుకైన జీవితానికి మూలస్తంభమని తెలిపారు. శక్తి ఉత్పత్తి, కణజాలం, జీవక్రియ నియంత్రణ, రోగనిరోధక శక్తి వ్యవస్థ పనితీరులో ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుందని వివరించారు. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితానికి తోడ్పాటును అందిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కె. సమత, ఫీల్డ్ వర్కర్లు వై. గంగా, కె. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకృష్ణ, పీడీ నేతను విధుల నుంచి తొలగించాలి

### పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

క్రీడాకారుల డబ్బులను కాజేస్తున్న, అవినీతికి పాల్పడుతున్న స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకిషన్, ఫిజికల్ డైరెక్టర్ నేత ను విధులనుంచి తొలగించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్కు పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో పురుషులకు ఖో ఖో పోటీలు తమిళనాడులో జరిగాయని, మన యూనివర్సిటీ నుంచి 12 మంది క్రీడాకారులు వెళ్లారని, వీరి కోసం యూనివర్సిటీ అధికారులు 76,800 రూపాయలు స్పోర్ట్స్ అధికారులు అందించారన్నారు. క్రీడాకారులకు ప్రయాణ, భోజనానికి 45 వేల రూపాయలు ఇచ్చారన్నారు. వారు తిరిగి మిగిలిన 5వేల రూపాయలు తిరిగి ఇచ్చారని తెలిపారు. వెళ్లిన క్రీడాకారులకు ముందుగానే లేదా వచ్చిన తర్వాత అని గేమ్ కిట్, ట్రాక్ షూట్ ఇతరములు ఇవ్వాలని, వీరికోసం నెల క్రితం చెల్లించిన డబ్బులను ఖర్చుచేయకుండా క్లైమ్ చేసిన మిగిలిన రూ. 36,800లు ఏం చేసినట్టు అని ప్రశ్నించారు. నెల రోజులుగా ఎందుకు క్రీడాకారులకు చెందిన డబ్బులు ఖర్చు చేయకుండా ఉన్నారన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలో క్రీడకారుల సెలక్షన్ జరిగినప్పుడు ప్రతి టీం నుంచి 1000 రూపాయలు తీసుకుంటున్నారని, నిర్వాహన కోసం 2000 రూపాయలు కూడా ఖర్చు కావడం లేదని, ఇప్పటివరకు టీంలు చెల్లించిన డబ్బులు ఏం చేశారని నిలదీశారు. అసలు క్రీడల గురించి తెలియని బాలకిషన్ క్రీడాకారులను ఎలా ఎంపిక చేస్తారని, స్పోర్ట్స్ లో అవినీతి చాప క్రింద నీరుల జరుగుతుందని, అవినీతికి పాల్పడుతున్న స్పోర్ట్స్ డైరెక్టర్, నేత పై చర్యలు తీసుకోవాలని, క్రీడాకారుల డబ్బులను వారికే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. అడ్మినిస్ట్రేటివ్ పొజిషన్స్ మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, దేవిక, బిందు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు..

### నగర మేయర్ దండు నీతూ కిరణ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత ఐదు సంవత్సరాల పదవీకాలంలో నగర అభివృద్ధి కోసం సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేటర్లతో కలిసి గత 5సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. 5 సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త సహకారంతో డివిజన్ లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపి గణేష్ గుప్తకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. మా కౌన్సిల్ ఏర్పాటుకు సహకరించి మమ్ములను నగర అభివృద్ధిలో భాగస్వాములను చేసిన మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తకు, అప్పటి ఎక్స్ ఆఫీసియో సభ్యులు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీలు వి. జి. గౌడ్, ఆకుల లలిత, డి. రాజేశ్వర్ కు, తోటి కార్పొరేటర్లకు, ఆదికారులకు, మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేశామని తరువాత రాబోయే కౌన్సిల్ సభ్యులు కూడా ఇంతకంటే ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## స్నేహ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా జడ్జ్ సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల చేతుల మీదుగా ఆవిష్కరించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. దివ్యాంగుల మధ్య సేవలందిస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులను, సిబ్బందిని జిల్లా జడ్జి ప్రత్యేకంగా అభినందించారు. దివ్యాంగుల పట్ల వారు చేస్తున్న సేవలు వర్ణించలేని అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పి. పద్మావతి, స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, దివ్యాంగ బాలబాలికలు పాల్గొన్నారు.

## ఇటుక బట్టి కార్మికుడి ఆత్మ హత్య..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ శివారులో ఏర్పాటు చేసిన ఇటుక బట్టి వద్ద కార్మికుడు మృతి చెందాడు. కల్లుకు బానిస అయిన ఇటుక బట్టి కార్మికుడు. చెట్టుకు ఊరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మచ్చెందర్ రెడ్డి తెలిపారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
25-01-2025
3

# నిజామాబాద్ పై ఇందూరు లెవెన్ జట్టు విజయం

## ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన బస్వా రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో నిజామాబాద్ లెవెన్ జట్టుపై ఇందూర్ లెవెన్ జట్టు విజయం సాధించింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన ఈ మ్యాచ్ ను అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, బాపూజీ వచనాలయం అధ్యక్షుడు భక్తవత్సలం ముఖ్యఅతిథిగా హాజరై ఇరుజట్లను పరిచయం చేసుకొని మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధినిర్వహణలో ఒత్తిడికి గురవుతున్న జర్నలిజంలో మా ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగేందుకు క్రీడలు ఎంత దోహదపడతాయన్నారు. విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంతేకాకుండా సమాజంలో నేటి యువత మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని, అటువంటి చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉండే విధంగా వారిని అవగాహన కల్పిస్తూ చైతన్యపర్చాలని సూచించారు. అనంతరం ఇరుజట్లను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి మ్యాచులను ప్రారంభించారు.

**46 పరుగుల తేడాతో ఇందూర్ లెవెన్ జట్టు విజయం**

ఫైనల్ మ్యాచ్ లో నిజామాబాద్ లెవెన్ వర్సెస్ ఇందూర్ లెవెన్ జట్టు తలపడ్డాయి. నిజామాబాద్ లెవెన్ జట్టుకు పి. శ్రీకాంత్, ఇందూర్ లెవెన్ జట్టుకు కే. రాజేష్ నాయకత్వం వహించారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇందూర్ లెవెన్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసింది. ఇందులో బ్యాట్స్మెన్ 4 బౌండరీలు, ఒక సిక్సర్ తో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించి 23 బంతుల్లో 31 పరుగులు చేశారు. అదేవిధంగా ఓపెనింగ్ బ్యాట్స్మెన్ ఉ ంగరాల దశరథ్ 26 బంతుల్లో మూడు బౌండరీల సహాయంతో 27 పరుగులు చేశాడు. మరో బ్యాట్స్మెన్ సాయి 15 బంతుల్లో ఒక బౌండరీ సహాయంతో 19 పరుగులు చేయగా 12 బంతుల్లో 2 బౌండరీలో సహాయంతో 14 పరుగులు చేశాడు. నిజామాబాద్ 11 బౌలర్లు శ్రీనివాస్ 2, శ్యాంసుందర్ 2, రవితేజ, రవి చరణ్ రెడ్డిలు చెరొక వికెట్ను పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన నిజామాబాద్ 11 జట్టు నిర్ణీత ఓవర్లలో 86 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇందులో జట్టుకు నాయకత్వం వహించిన శ్రీకాంత్ 18 పరుగులు చేయగా మిగతా బ్యాట్స్మెన్లు అంతగా రాణించలేక పోయారు. బౌలర్లు కెప్టెన్ బాధ్యతలు స్వీకరించిన కేసు రాజేష్ 3 వికెట్లు పడగొట్టగా వాగ్మా రే సుభాష్ 2, బైర శ్రీకాంత్ 2 వికెట్లను పడగొట్టారు. దీంతో ఇందూర్ లెవెన్ జట్టు 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 26న జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బహుమతులను అందజేయనున్నారు. ఈ మ్యాచ్ కు రఫీఖ్, షారుఖ్ ఎంపైర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైరా శేఖర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల ఉపకరణముల ఎంపిక శిబిరానికి విశేష స్పందన..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ లోనిఎస్ఎంబి ఫంక్షన్హాల్లోవికలాంగులఉపకరణములఎంపిక శిబిరం అలీమ్ కో హైదరాబాదు , జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడంజరిగింది. ఈ శిబిరానికిబాన్సువాడనియోజకవర్గం లోని వివిధ రకాల వైకల్యము వికలాంగులు అత్యధిక సంఖ్యలో హాజరైనారు. ఈ వికలాంగుల శిబిరమునకు బాన్స్వాడ శాసనసభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు .వారు మాట్లాడుతూ ఇట్టి శిబిరాన్ని నిర్వహిస్తున్న అలింకో ప్రతినిధులను జిల్లా సంక్షేమ అధికారిని వికలాంగులఉపకరణముల గురించి వివరంగా అడిగితెలుసుకున్నారు. నేటి వరకు కామారెడ్డి జిల్లాలో ఈ క్యాంపుల ద్వారా మొత్తం 1892 మంది వికలాంగులను గుర్తించడం జరిగింది. ఈ శిబిరాల ద్వారా ఎంపిక కాబడిన వికలాంగులకు ఉచితముగా బ్యాటరీ సైకిల్, వీల్ చైర్లు ,చంక కర్రలు, వినికిడి యంత్రాలు, మొదలైనవి పంపిణీ చేయబడతాయి. ఈకార్యక్రమానికి ఆగ్రోటెక్ చైర్మన్ కాసుల బాలరాజు వివిధ ప్రజాప్రతినిధులు వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, సూపర్వైజర్ లు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది ,పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి చేయూత అందించేందుకు ముందుకు వచ్చారు. ఆ గ్రామమాజీ ఉపసర్పంచ్, బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను బాధిత కుటుంబానికి అందజేశారు.ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కొమ్మేటి విజయ సత్యం బాధిత కుటుంబానికి శుక్రవారం చేయూతను అందించారు.గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతిచెందారు.విషయం తెలుసుకున్న సత్యం 25కిలోల బియ్యంతో పాటు ఇతర నిత్యవసర సరుకులను అందజేశారు. మృతుడి తల్లి మతిస్థిమితం లేకపోవడంతో పాటు,తండ్రి పక్షవాతంతో బాధపడుతున్న కుటుంబానికి సహాయ సహకారాలు అందించిన సత్యం దాతృత్వాన్ని గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో ఆపదలో ఉన్నవారికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.గ్రామం లోని పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ సిరాజ్, షేక్ ఖలీల్, షేక్ జమీర్, ఎర్ర శేఖర్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు ధైర్యంగా ఉండాలి

## జిల్లా జడ్జి సునీత కుంచాల.. ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా కోర్టు నుంచి ధర్నా చౌక్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా జడ్జి కుంచాల సునితా జండా ఊపి ప్రారంభించారు. ధర్నా చౌక్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులు, న్యాయవాదులు మానవహారం నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ధైర్యంగా ఉండాలని, ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలని, ఆరోగ్య, ఎలాంటి సమస్యలు ఉన్నా ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు చెప్పాలని సూచించారు. ప్రధానంగా నెలసరి సమస్యలు ఉన్న కూలంకషంగా మాట్లాడాలని లోలోపల కుమిలిపోకుండా బయటకు చెప్పుకోవాలన్నారు. డిసిపి బస్వారెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీని ఆదర్షంగా తీసుకుని ముందుకు సాగాలని, ఎలాంటి సమస్యలు ఉన్న 1098కు ఫోన్ చేయాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టాయని, వాటిని ఉపయోగించకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మంచి ఉన్నత స్థాయిలో ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. బిసి ఉపాధ్యా య సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా జడ్జి కుంచాల సునితాను ఆదర్షంగా తీసుకొని అభివృద్ధి పథాన అడుగులు వేస్తూ సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. అనంతరం అర్సపల్లి, గుండారం, మల్లారం, సిర్నాపల్లి పాఠశాల విద్యార్థుల కోసం దాతల సహకారంతో సానిటరి నాప్కిన్ లను, మిషన్ లను అందించారు. ఈ కార్యక్రమంలో బిసిటియు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, గౌరవ సలహాదారులు రమణ స్వామి, సత్యనారాయణ, విజయ్ కుమార్, రాజ్ కుమార్ సుబేదార్, ఇతర న్యాయవాదులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇందూర్ అర్బన్ నియోజకవర్గ అభివృద్దే నా బాధ్యత

## ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇందూరు అర్బన్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే నా బాధ్యతగా తీసుకుంటానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని భూమి పూజ చేసి ప్రారంభించారు. సీసీ రోడ్, పనులు నాణ్యతతో, త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా నగరంలోని 16వ డివిజన్ దుబ్బ, 17వ డివిజన్ రాజీవ్ నగర్, 39వ డివిజన్ గౌతమ్ నగర్, 41వ డివిజన్ చంద్రశేఖర్ కాలనీలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మున్సిపల్ నగర మేయర్ నీతు కిరణ్ తో పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 14వ ఫైనాన్స్ ద్వారా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, నిర్మాణ పనులకు నేడు భూమి పూజ చేశామన్నారు. సీసీ రోడ్, నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని ద్వాజం ఎత్తారు. ముఖ్య మంత్రి పక్షపాతంగా వ్యవహారిస్తున్నారని, కొన్ని నియోజకవర్గలకు కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఇందూర్ నియోజకవర్గం పై పక్షపాతంగా వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు వంద కోట్లు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి స్పందించి నియోజకవర్గం అభివృద్ధికి వంద కోట్లు విడుదల చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 16వ డివిజన్ పంచ రెడ్డి ప్రవళిక, 17 డివిజన్ మాయావర్ సవిత, 39వ డివిజన్ నీచ్చంగ్ లత, కృష్ణ, 41వ డివిజన్ బురుగుల ఇందిర, వినోద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులున్నారు.

# నిజాయితీ సమయపాలన విజయ సోపానాలు

## ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సత్యనారాయణ స్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, ప్రతి పనిని నిజాయితీగా పూర్తి చేయడం, నేర్చుకున్న జ్ఞానాన్ని జీవితంలో ఉపయోగించడం మనిషిని విజయ తీరాలకు చేరుస్తాయని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ నక్షత్రం సత్యనారాయణ స్వామి అన్నారు. సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జీవన కలల నైపుణ్యాలపై శిక్షణనిచ్చారు. చదువుతో సమాజంలో గౌరవం వస్తుందని, చదువుతో వచ్చిన సంస్కారం వల్ల మంచి కుటుంబాలు ఏర్పడతాయని తద్వారా దేశంలో సంస్కారం వెల్లివిరుస్తుందని ఆయన తెలిపారు. పదవ తరగతిలో విజయం సాధించాలంటే పూర్తి అయిన సిలబస్ను ఒక ప్రణాళిక వేసుకుని పునఃశ్చరణ చేసుకోవాలని, అందులో నిజాయితీ ముఖ్యమని సోదాహరణంగా వివరించారు. చదువు అంటే కేవలం విద్యార్థులకు మేలు చేసేది కాదని, విద్యార్థుల కుటుంబానికి, నివసిస్తున్న ఊరికి సమాజంలో గొప్ప స్థానం కలిగిస్తుందని ఆయన అన్నారు. అలసట వచ్చినప్పుడు కొంత రెస్టు తీసుకుని మెదడుకు స్ట్రెస్ రాకుండా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మార్కులు సంపాదించడం కన్నా జ్ఞానం సంపాదించడంపై ప్రధాన దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. లలిత, ఉపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, డి. గోపాల్, మహమ్మద్ జావిద్, సిహెచ్ విద్యాసాగర్, ఘనపురం దేవేందర్, డాక్టర్ ఎస్. గంగాధర్, రంగు కృష్ణంరాజు, శ్రీలత, సుజాత అనిత, లలిత, స్వరూప పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల గోవిందా వనమాల క్షేత్రాన్ని సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే ఛీఫ్

## ఇంజినీయర్ ఆంజనేయ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వివిధ రైల్వే స్టేషన్ల ఇన్స్పెక్షన్ల భాగంలో నిజామాబాద్ కు వచ్చిన సౌత్ సెంట్రల్ ఛీఫ్ ఇంజినీయర్ ఆంజనేయ రెడ్డి మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామంలో గల ఇందూరు తిరుమల ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమారాచార్య స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం ఆంజనేయ రెడ్డి ఆలయ కేంద్రంగా చేస్తున్న ఆధ్యాత్మిక ప్రకృతి సేద్యాన్ని చూసారు. గోశాలలో సంచరించి గోసేవ చేసుకున్నారు. కట్టె గానుగ యూనిట్ కూడ సందర్శించారు. ఆలయం కేంద్రంగా సమాజ నిర్మాణం కోసం పని చేస్తున్న ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డిని వారు అభినందించారు. వారితో పాటు ఏ ఈ శ్రీహరి, ఆలయ సేవకులు నరాల సుధాకర్, ప్రవీణ్, పృథ్వి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలకు ఆర్ఓ ప్లాంట్ బహూకరణ..


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రం సత్యనారయణ పురం గ్రామంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్దులకు మంచినీటిని అందించాలనే ఉద్దేశ్యంతో మల్లంపాటి సుజాత మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు హైద్రాబాద్ వారు కీ శే మల్లంపాటి సుజాత జ్ఞాపకార్థం ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం బహుకరించండం జరిగినది. ఈ ప్లాంట్ ను రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు యల మంచిలి శ్రీనివాస రావు చేతులమీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శివశంకర్ ,ట్రస్టీలు,శ్రీధర్ ,కిశోర్,అజయ్ ,మొయినుద్దీన్, సంజీవ్, ప్రకాష్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు రెడ్డి రాంబాబు ,బాణోత్ రమేష్ , గంగప్ప, కంది శ్యామ్, నారాగౌడ్, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డిలో రెండు ఆలయాల్లో చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్





బిక్కనూర్ మండల కేంద్రంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు రెండు ఆలయాల్లో చోరీ చేసి నగదును అపహరించుకపోయారు. ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామంలోని రేణుకా దేవి ఎల్లమ్మ ఆలయం తో పాటు, పెద్దమ్మ దేవి ఆలయంలో చొరబడి హుండీలను పగలగొట్టి హుండీలో ఉన్న డబ్బులను ఎత్తుకెళ్లారు. చోరీకి పాల్పడిన నిందితుల ఫోటోలు ఆలయాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో నిక్షిప్తమ య్యాయి. విషయం తెలుసుకున్న బిక్కునూరు ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలోపోలీసులు ఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. ఎస్సై మాట్లాడుతూ ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది రెండు ఆలయాల్లో చోరీకిపాల్పడ్డ దుండగులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై ఆంజనేయులు తెలియజేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రజా పాలనలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు!





## అర్హులైన లబ్ధిదారులు అందరికీ సంక్షేమ పథకాలు అందాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభ సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపికలు ప్రతిష్టాత్మక లబ్ధిదారుల ఎంపికలో ప్రజలు ఆందోళనలో చేయడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ ఎంపీ ఓ రజిని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సభలో ప్రజలు లబ్ధిదారులు ఎంపికలో గందరగోళం చేయడం జరిగింది వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులకు అర్హత ఉన్నవారిని ఎంపిక చేసి వారి పేర్లను గ్రామ సభలో చదవడం జరిగింది ప్రజలు కొంతమంది ఆందోళన చేపట్టారు అర్హత ఉండి కూడా చాలామందికి పథకాలు రాలేదు అర్హత లేని వారికి పథకాలు వచ్చాయని వారు అధికారులను నిలదీశారు. పంచాయతీ సెక్రెటరీ సోమన్న మాట్లాడుతూ లబ్ధిదారులు ఎంపికలు ప్రతి ఇంటికి తిరిగి సర్వే చేసి అర్హులను గుర్తించి అప్రోవ్లు చేయడం జరిగింది రానివారు ఎలాంటి ఆందోళన చెందొద్దని అర్హత ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. సంక్షేమ పథకాల దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు ఆర్ ఐ వెంకన్న , సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రావుల రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సూదగాని నాగేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్, వడ్లకొండ ఆదం, దాసరి శ్రీనివాస్, ఉప్పలయ్య,నిరంజన్, జనక శేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు ఉపకార పరికరాల పంపిణీ

### మహోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబి ఫంక్షన్హాల్లో మహిళా,శిశు, దివ్యాంగులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ , అనిల్ కో వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసినటు వంటి దివ్యాంగులకు ఉపకార పరికరాల పంపిణీ లబ్దిదారుల ఎంపికకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల, బాన్సువాడ సిడిపిఓ సౌభాగ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, దివ్యాంగులు, పాల్గొన్నారు.

# జెండా వందనం నాడు కచ్చితంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఆదివారం జనవరి 26న జరిగే జెండా వందనం సందర్భంగా కచ్చితంగా భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి అంటూ మాల మహానాడు మండల అధ్యక్షులు మిర్జాపురం సాయన్న రాములు, సైదయ్య ఆధ్వర్యంలో తాసిల్దార్ గంగాధర్ కామ్లేకు వినతిపత్రం బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం లో ఇవ్వడం జరిగింది. చలచోట్ల చిత్రపటలు పెట్టడం లేదని ఈ విషయంపై విచారణ చేసి కచ్చితంగా పెట్టేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు, దళిత సంఘ నాయకులు, పాల్గొన్నారు .

# నేడు జాతీయ ఓటరు దినోత్సవం

## ఓటు విలువను విస్తృతంగా ప్రచారం చేస్తున్న లెక్చరర్ ఉమాశేషారావు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్








ప్రజా స్వామ్య భవిష్యత్తు తీర్చిదిద్దే స్వతంత్ర భారత ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన రోజును పురస్కరించుకుని 2011 జనవరి 25న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ అధ్య క్షతన అప్పటి సమాచార ప్రసారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అంబికా సోని తీర్మానం ప్రకారం ఈ రోజు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జరుపుతున్నారు. 8.5 లక్షల పోలింగ్ కేంద్రాలలో 18 సంవత్సరాలు నిండిన ఓటర్లను నమోదు చేయడం దీని ఉద్దేశ్యం. దీని ప్రాధాన్యతను తెలియ చేస్తూ సీవీక్స్ లెక్చరర్ గా పనిచేస్తున్న ఉమాశేషారావు ఓటరు చైతన్యానికి తనవంతు కృషి చేస్తున్నారు. చదివిం ది బోధించేది రాజనీతి శాస్త్రం అయిన తనకు ఉన్న తెలుగు సాహిత్య పరిజ్ఞానంతో ఎన్నికల ముచ్చట్లు అనే పుస్తకాన్ని పూర్తిగా గ్రామీణులు మాట్లాడుకునే గ్రామీణ భాషలో రాసి ఓటుహక్కు నమోదు నుంచి ఎన్నికల్లో ఓటు విలువ తెలుపుతు ప్రజాస్వామ్య భవిష్యత్తు కు ఓటరు బాధ్యత తెలి పారు. మద్యం మత్తులో ఓటు వేయకు భవిత కర బ్ చేసుకోకు, ఒక్కఓటే అ నే నిర్లక్ష్యం ప్రమాదం, నీ ఓ టు ప్రజాస్వామ్యపు పండుగ పూర్తిగా నిరక్షరాస్యుల కు సైతం అర్థం అయ్యే విధంగా నినాదాలు రాసా రు. బోధించే శాస్త్రం ఒక్క ప్రభావం తెలుగు అంటే ఇష్టంతో ఈ పుస్తకాన్ని రా సి కామారెడ్డి జిల్లా తొలి కలెక్టర్ సత్యనారాయణ చే ఆవిష్కరించారు. కళాశాలలో లింకన్ క్లబ్ ఏర్పాటు చేసి ఎలక్షన్ లిటరసీ క్లబ్ ఏర్పాటు చే సి ఆఫ్ లైన్మరియు ఆన్లై న్ ద్వారా అవగాహన కల్పించి వారిలో చైతన్యం కల్పించారు. ఫారం 16 నింపే విధానం,ఓటు రకా లు, వి.వి.ప్యాడ్, ఇవిఎంల పై విస్తృతంగా అవగాహన కల్పించారు. భారత దేశం ప్రపంచంలో నే అతి పెద్ద ప్రజాస్వా మ్య దేశం. నేటి బాలురే పటి పౌరులు నేటి ఓటరు భవిత నిర్మాత ఓటింగ్ ప్రక్రియ లో బాధ్యతగా పాల్గొని నిష్పక్షపాతంగా నిర్భయంగా ఓటు వేద్దాం. మన ప్రజాస్వామ్య భవిష్యత్తు మన చేతు ల్లోనే అనేది మరవద్దు.

# జాతీయ బాలికల దినోత్సవంలో పాల్గొన్న పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎస్టి ఆశ్రమ పాఠశాలలో జిల్లా బాలికల సంరక్షణ , మహిళా సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం, బేటి బచావో - బేటి పడావో పథకం 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,జిల్లా మహిళా సంక్షేమ అధికారిని ప్రమీల , బాలికల సంరక్షణ కమిటీ సభ్యులు స్వర్ణలత,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో సెంట్రల్ టెలికాం అడ్వైజరీ డైరెక్టర్ కమిటీ మెంబర్,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని కృష్ణ చేతుల మీదుగా అందించడం జరిగినది. మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన ఏ పుల్లారావు, తూటిగుంట్ల గ్రామానికి చెందిన జి పుల్లమ్మ ,బోనకల్ గ్రామానికి చెందిన జి ఆనంద్ బాబు, జి శ్రీను, జి నరేష్ బాబు, గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన పెద్ద హుస్సేన్ ,కుక్కల భూషణం ,చోప్పగట్లపాలెం గ్రామానికి చెందిన రమాదేవి, ఆళ్లపాడు గ్రామానికి చెందిన ఎం నాగమణి లకు చెక్కులు అందించడం జరిగినది. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఖమ్మం ఎంపీ రామసహయం రఘురామిరెడ్డికి,టెలికాం అడ్వైజరి కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ ఏఎస్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో జాతీయ బాలిక దినోత్సవంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికల పట్ల వివక్ష, సంరక్షణ, హక్కులు,ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల వంటి విషయాలపై న అవగాహనా కల్పించారు. అదేవిధంగా ప్రస్తుతం మన దేశం అభివృద్ధి లో దూసుకుపోతున్నందున ఇంకనూ ఆడపిల్లలకు పోషకహారం, విద్య, వైద్య, సంరక్షణ, గౌరవం తదితర విషయాలలో వెనకబడి ఉన్నాము. ఇది మారాలంటే తల్లి దండ్రులలో సమాజంలో మార్పు మరింత అవసరమన్నారు.అడపిల్లలను బాగా చదివించాలని,అడ, మగ బేధం లేకుండా ఇద్దరినీ సమానంగా చూడటం నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు సాయి చరణ్ ,విద్యార్థులు, పాల్గొన్నారు.

# రూ.5 కోట్లతో మార్వాడీ వ్యాపారి పరార్!

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బంగారం షాప్ వ్యాపారి బోర్డు తిప్పేసి ప్రజలకు టోకరా పెట్టిన సంఘటన యాదాద్రి భువనగి రి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణంలో చోటుచేసుకుంది. రూ.5 కోట్లతో గురువారం అర్ధరాత్రి నుంచి బంగారం వ్యాపారి జితేందర్ కనిపించకుండా పోవడంతో స్థానికులు షాపు ఎదుట ఆందోళనకు దిగారు. పట్టణంలోని పాతగుట్ట చౌరస్తాలో ఉండే జైభవానీ జ్యువెల్లర్స్ యజమాని జితేందర్ బంగారంతో పాటు వడ్డీ వ్యాపారం చేస్తూ గత సంవత్సర కాలంగా యాదగిరిగుట్టలో నివసిస్తున్నాడు. గురువారం అర్ధరా త్రి నుంచి బంగారం షాపు యజమాని జితేందర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధువుల ఫోన్లు స్విచ్చాఫ్ వస్తున్నాయని బాధితులు తెలిపా రు. దీంతో ఆందోళనకు గురైన బాధితులు శుక్రవారం ఉదయమే షాపు దగ్గర వచ్చి చూసేసరికి షాపు మొత్తం ఖాళీగా కనిపించడంతో ఒక్కసాగు కంగుతిన్నారు. షాపు ఎదుట బాధితులు ఆందోళనకు దిగారు. నమ్మకంగా ఉంటూనే ఇలా చేశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఇతర మార్వాడీ షాపుల దగ్గర జితేందర్ గురించి ఆరా తీశారు. కాగా, బాధితుల ంతా షాపు ఎదుట కూర్చొని త మకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. మార్వాడీలను నమ్మి మోసపోయామని, రాత్రికి రాత్రే నగలు, డబ్బులతో ఉడాయిస్తాడని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, బాధితుల ఆందోళనకు మద్దతుగా నిలుస్తూ స్థానిక నేతలు, పలువురు ప్రజలు ధర్నాకు దిగారు. బంగారం వ్యాపారి జితేందర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలం టూ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానికులు, బాధితులు కోరుతున్నారు. రూ.5 కోట్ల కం టే ఎక్కువే ఉంటుందని, 100 మందికిపైగా బాధితులు ఉండొచ్చని స్థానికులు తెలిపారు.

## మార్వాడీ దుకాణాల ఎదుట ఆందోళన

యాదగిరిగుట్టలో బంగారం వ్యాపారి రూ.5 కోట్లతో ఉడాయించడంతో బాధితులు పట్టణం లోని ఇతర మార్వాడీల దుకాణాల ఎదుట ఆందోళనకు దిగారు. రూ.5 కోట్లతో ఉడాయించిన జితేందర్ ఆచూకీ తెలపాలని డిమాండ్ చేశారు. జైభవానీ జ్యువెలరీ పక్కనే ఉన్న మరో జ్యువెలరీ షాపు ఎదుట బాధితులతో పాటు మరికొందరు ధర్నా కు దిగారు. ఇతర మార్వాడీ బంగారం షాపుల్లోని కస్టమర్లు తమ బంగారం, డబ్బులకు గ్యారంటీ లేదని, వెంటనే తమ నగదు, డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్రమత్తమైన పోలీసులు ఆందోళనకారులను అదుపు చేశారు.

## జైభవానీ జ్యువెల్లర్స్ బాధితులు వీరే

యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరాంనగర్‌కు చెం దిన తమ్మిడి సుదర్శన్ జ్యోతి దంపతులు 16 తు లాల బంగారం తాకట్టు పెట్టి రూ.5 లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట మండలం , సైదాపురం గ్రామానికి చెందిన షేక్‌గౌస్ రూ.2 లక్షల వరకు మోసపోయినట్టు తెలిపారు. అదే వి ధంగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన గుండు జ్యోతి 7 తులాల బంగారం తాకట్టు పెట్టి రూ. 2.10 లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. సుదగాని స్వప్న 20 తులాల బంగారం తాకట్టు పెట్టి రూ. 10 లక్షలు తీసుకున్నట్లు తెలిపారు.

TIMES OF VARTHA (25-01-2025)MADKA_times of varha main (13-2).qxd 1/25/2025 6:53 AM Page 5



# చరిత్ర సృష్టించిన రాచకొండ పోలీస్ యంత్రాంగం..!

## భారీ మొత్తంలో స్వాధీన పరుచుకున్న డ్రగ్స్ సైంటిఫిక్ పద్ధతుల్లో ధ్వంసం..






**టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి (ఖాజా భాయి)**

రాచకొండ పోలీస్ ఏరియాను మత్తు పదార్థాల రహితంగా మార్చేందుకు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాలతో పోలీస్ యంత్రాంగం సమిష్టిగా కృషి చేస్తుంది. మత్తు పదార్థాలు డ్రగ్స్‌ల గుప్పెట్లో చిక్కుకున్న యువత వారి భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటుంది. ఈ తరుణాన రాచకొండ పోలీస్ యంత్రాంగం మత్తు పదార్థాల విచ్చలవిడిగా రవాణా, వాడక పై తీవ్ర ఆందోళన కలిగిస్తున్న తరుణాన డేగ కన్నేసి తమ ఏరియాలలోని పోలీస్ స్టేషన్ల పరిధిల్లో కోట్లాది రూపాయల విలవ చేసే మారకద్రవ్యాలను కొందరు సంఘ వ్యతిరేక శక్తులు రవాణా చేస్తున్నపుడు రికార్డు స్థాయిలో స్వాధీన పరుచుకుని చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే.. రాచకొండ ఏరియాలోని 19 పోలీస్ స్టేషన్ల పరిదుల్లో ని వివిధ విభాగాలలో వీధిలో నిర్వహిస్తున్న పోలీస్లు, అందుకున్న విశ్వాస నియమైనా సమాచారం మేరకు నాటేకీయ ఫక్కీలో 1879.914 గ్రాముల గాంజా,10 గాంజా సాప్ లింగ్స్, 433 యాభా గోలీలు, 390.904 గ్రాముల ఓపియం, ఓపిఎం లిక్విడ్, 2.850 గ్రాముల ఎండిఎం పౌడర్, 2 ఎల్ ఎస్‌టి బోర్డ్స్, 188.61 గ్రాముల ఏంఎల్ హీరోయిన్ (పౌడర్, క్రిస్టల్) 3.769 కేజీల హరీష్ ఆయిల్ ను ఆధునాతన ఆక్సికరణ ప్రక్రియ, ఎలక్ట్రో కెమికల్ ప్రక్రియ వంటి పద్ధతుల్లో బయోడిగ్రేడేషన్ పద్ధతుల్లో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామ శివార్లలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో స్థాపించిన రామ డిస్పోజల్ కంపెనీలో పోలీస్ అధికారులు శుక్రవారం ధ్వసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ డిసిపి ప్రవీణ్, రాచకొండ అడ్మిట్ డిసిపి ఇందిరా, రాచకొండ పోలీస్ భువనగిరి ఏసిపి రాహుల్ రెడ్డి, సుమారు 19 రాచకొండ పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ అధికారులు, ఎస్సైలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## అర్హత కలిగిన అందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

### - ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన సిపిఎం



**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**

ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని సిపిఎం మండల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చంద్రుగొండ మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి రామిరెడ్డి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఇస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కి పని దినములతో సంబంధం లేకుండా ఉపాధి హామీ కూలీలందరికీ ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో జాబితాలో అర్హుల పేర్లు లేవని వెంటనే మళ్లీ సర్వే చేసి అర్హత కలిగిన వారందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విడుదలవారీగా నిరసన కార్యక్రమాలు, ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల ఆర్గనైజర్ పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, రాయి రాజా, ఎస్కే నాగుల్ మీరా, అయ్యన్నపాలెం గ్రామ శాఖ కార్యదర్శి చర్లపల్లి రాజా, కంభంపాటి కాంతారావు, పి వీరభద్రం, దాసరి సీతారాములు, బేతి వంశీకృష్ణ, దాసరి క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ లబ్ధి చేకూర్చందుకే ప్రజాపాలన గ్రామసభలు





**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. అనంతరం గ్రామ సభలో రైతు భరోసా దరఖాస్తులు 18, ఇందిరమ్మ ఆత్మ భరోసా 74, రేషన్ కార్డ్ 501, ఇందిరమ్మ ఇండ్లు 330, గ్రామ సభలో వచ్చినటువంటి దరఖాస్తులను పరిశీలిస్తామన్నారు. దరఖాస్తులు చేసుకునేవారు ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆనందం, ఏపీఓ రాధిక, ఏఈఓ లత, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, రెవెన్యూ అధికారులు రాజు, ఎఫ్ ఎ కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, మాజీ వార్డ్ సభ్యులు పిల్లి సంతోష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్ల శ్రీనివాస్, ఇటిక్యాల వెంకటేశ్వర్ రెడ్డి, పుట్ట బాలు, నట లింగం, బుడ్డ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఇటిక్యాలబాగా రెడ్డి, బుడ్డ బుచ్చయ్య, బండి గణేష్ గౌడ్, వడ్ల దేవరాజ్, తిప్పని ఇస్త్రారి, మంగలి నర్సింలు, వడ్ల బ్రహ్మానందం, బైండ్ల పర్ష రాములు, ఏఎన్ఎం లు, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్‌జిటి ఉపాధ్యాయ సంఘం 2025 కాలమానిని ఆవిష్కరణ..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**



బాన్సువాడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి చేతులమీదుగాఅట్టహాసంగా ఎస్ జి టి సంఘం జిల్లా 2025 కాలమానిని శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్జిటీల ప్రధాన డిమాండ్లైన 1. ఉపాధ్యాయ ఎమ్మెల్సీఎన్నికలలోఎమ్మెల్సీఓటు హక్కు ఎస్ జిటి ఉపాధ్యాయులకు కల్పించే విధంగా ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించార. ఈకార్యక్రమంలో ఎస్జిటి సంఘం కామారెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అయ్యల సంతోష్, ఎస్‌జిటి సంఘం బాన్సువాడ పవార్ హీరాలల్, ప్రధాన కార్యదర్శులు పోతుగంటి హన్మాండ్లు, వినిత ,మండల ఉపాధ్యక్షులు పండరి,రవికుమార్ రాథోడ్సంజయ్,మండలకోశాధికారి శ్రీనివాస్, నాయకులు కరేలా శ్రీకాంత్, వాజీద్ అలీ రమేష్ నాయక్,సాయిరాం,శ్రీనివాస్, ,అజ్మీరా, విట్టల్, సత్యనారాయణ, హట్యాసింగ్, పాల్గొన్నారు.

## అధికారి బదిలీ అయినా బోర్డు మారలే

**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**




భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న సమాచార హక్కు చట్టం బోర్డు పై ఉన్న అధికారులపేర్లు మారలేదు. భిక్కనూరు ఎంపిడిఓ బదిలీ అయి దాదాపు పది నెలల కంటే ఎక్కువ రోజులు అయింది. ఇప్పడి వరకు సమాచార హక్కు చట్టం 2005 బోర్డు మారలేదని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారులు ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజలకు అవసరం ఉండే సమాచారం హక్కు చట్టం బోర్డుపై పేర్లు పై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామలలో గ్రంధాలయాలు ఏర్పాటు

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూరు మండలంలో ప్రతి గ్రామంలో గ్రామీణ గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం బిక్కనూర్ మండలం అంతంపల్లి గ్రామం మాజీ సర్పంచ్ పున్న గంగయ్య ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామం లో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నిఖిల్ తదితరులున్నారు.

## రాజ్యాంగ రక్షణ సభలో బాన్సువాడ మాల మహానాడు, దళిత సంఘం, నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

నిజామాబాద్ లో జరిగినటువంటి రాజ్యాంగ రక్షణసభలోగాయకుడు షాన్ రెంజర్ల రాజేష్ మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూభారతరాజ్యాంగం భారతదేశ ప్రజలందరికీ ఒక రక్షణ కవచం లాంటిదని, రాజ్యాంగం జోలికి గాని బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి గానీ ఎవ్వరు తక్కువ చేసి మాట్లాడిన అన్ని వర్గాల ప్రజలు దాన్ని ఖండించే విధంగా అన్నివర్గాల ప్రజలకు బాధ్యత ఉందని రాజ్యాంగంను రక్షించుకోవడం కోసం అందరం భాగస్వాములు కావాలని ఈ సభ ద్వారా సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కులాలు ఐక్యంగా ఉంటే ఓర్వలేకనరేంద్ర మోడీ, చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరమీదకితెచ్చి ఎస్సీల ఐక్యత ను విడ దిశారని అన్నారు. జిల్లామాలమహానాడుఆధ్వర్యంలో నిజామాబాద్ న్యూ అంబేద్కర్ భవన్లో జరిగిన భారత రాజ్యాంగ రక్షణ సభకు బాన్సువాడ నుంచి తరలి వెళ్లిన బాన్స్వాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేరై నరసింహులు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గైని రవి, బాన్సువాడ డివిజన్అల్ ఇండియా అంబేద్కర్ సంగం ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, బాన్స్వాడ మండల మాల మహానాడు నాయకులు బేగరి డాక్టర్ సాయిలు, పోతురాజు సాయిలు, పోచారం మోహన్ ,దాదెకర్ సురేష్, కాలే పుండలిక్ ,నాగనాథ్, పాల్గొన్నారు.

## పండర్పూర్ పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



మూడు దశాబ్దాల కాలంగా బాన్సువాడకు ప్రాతినిధ్య వహిస్తున్న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎప్పుడు ప్రజల్లో ఉండాలంటూ ఆయన ఆశయం. అంతేకాదు, గ్రామ పంచాయతీ స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు బాన్స్వాడను తీసుకువచ్చారు. దేవాలయాలు, ప్రార్థన మందిరాలు, చర్చిల నిర్మాణాలకు తన వంతుగా సహాయం అందించి బాన్సువాడము ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చారు పోచారం శ్రీనివాస్ రెడ్డి. అయ్యప్ప పాదయాత్ర, సరస్వతి మాల ధారణ పాదయాత్ర, పండర్పూర్ వెళ్లే భక్తుల పాదయాత్రలు ప్రారంభిస్తూ వారికి ఎంతో ఉత్సవాన్ని నింపుతున్నారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. శుక్రవారం బాన్స్వాడ నుంచి పండర్పూర్‌కు పాదయాత్రగా వెళ్తున్న భక్తుల పాదయాత్రను పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. భక్తులతో కలిసి తబలా వాయిస్తూ భక్తులతో కొద్ది దూరం పాదయాత్రగా వారితో నడిచారు.. ఎమ్మెల్యే పాదయాత్రలో పాల్గొనడం పట్ల భక్తుల్లో ఎంతో నూతన ఉత్సవం కనిపించింది. అనంతరం వారికి దివ్య ఆశీస్సులు అందజేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి. పాదయాత్రలో ఏ అవసరాలు ఉన్న తనకు సమాచారం అందిస్తే సేవ చేయడానికి తన కార్యకర్తలు ముందుకు వస్తారని పాదయాత్ర చేస్తున్నా భక్తులకు భరోసా అందించారు. బాన్సువాడ నుండి పండరీపూర్ వరకు పాదయాత్ర శుక్రవారం ప్రారంభమైంది. ఇట్టి కార్యక్రమంలో తులసీమాతను ఎత్తుకున్నహకోల్పన పాదయాత్ర సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు .

## నిరసనలు, నిలదీతల మధ్య గ్రామసభలు

**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**



సదాశివనగర్ మండలంలోని గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిరసనలు, నిలదీతల మధ్య ముగిశాయి. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం ప్రారంభించిన గ్రామ సభలు గందరగోళంగా మారాయి. అర్హులకు కాకుండా అనర్హులకు ఏలా ఎంపిక చేస్తారని ప్రజలు అధికారులను నిలదీశారు. అర్హులమైన మాకు ఇందిరమ్మ ఇండ్లలో తమ పేర్లు లేవని కొందరు, రేషన్ కార్డులలో పేరు రాలేదని, ఆత్మీయ భరోసా రాలేదని మరికొందరు నిరసనలు తెలిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ సేవలో, ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన అధికారులు ఇంటింటికి తిరిగి సర్వే చేసిన నా పేరు ఎందుకు నమోదు కాలేదని అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ఇలా ఎన్నిసార్లు దరఖాస్తు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాలని ప్రశ్నించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
25-01-2025


# బీజేపీ నుంచి సీఎం పదవి ఆఫర్ : మనీశ్ సిసోడియా

**న్యూఢిల్లీ :** తీహార్ జైలులో తానున్న సమయంలో తనకు ముఖ్యమంత్రి పదవిని బీజేపీ ఆఫర్ చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు మనీశ్ సిసోడియా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఓ జాతీయ మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. " నేను జైల్లో చాలా ఇబ్బందులు పడుతున్నానని బీజేపీకి అర్థమైంది. నా భార్య అనారోగ్యంగా ఉందని, కుమారుడు చదువుకుంటున్నాడని తెలుసు. అప్పుడు వాళ్లు నాకు ఓ అల్టిమేటమ్ ఇచ్చారు. ' అరవింద్ కేజ్రీవాల్‌ను వదిలేయ్. లేదా జైల్లోనే మగ్గిపో' అని చెప్పారు. నేను బీజేపీలో చేరితే ఆప్ ఎమ్ఎల్ఏల కూటమిని విచ్ఛిన్న చేస్తామని చెప్పారు. నన్ను ముఖ్యమంత్రిని చేస్తామని ఆఫర్ ఇచ్చారు. ఆ ఆఫర్‌కు అంగీకరించక పోతే సుదీర్ఘకాలం జైల్లోనే ఉండేలా చేస్తామని బీజేపీ బెదిరించింది" అని సిసోడియా ఆరోపించారు. ఈ సందర్భంగా బీజేపీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ' ఇదే వారి విధానం. ఇతర పార్టీల నుంచి నేతలను కొనుగోలు చేస్తారు. బీజేపీని వ్యతిరేకించే ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటారు. వారు మాట వినకపోతే తప్పుడు కేసులతో జైలుకు పంపిస్తారు. స్కూళ్లు, ఆస్పత్రులు, ప్రజల అవసరాలతో వాళ్లకు పట్టింపు లేదు. కేవలం అధికారం కోసమే ఆరాటపడుతారు. " అని సిసోడియా దుయ్యబట్టారు. ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించిన కేసులో సిసోడియా 2023లో అరెస్టయిన సంగతి తెలిసిందే.న దాదాపు 17 నెలల పాటు కస్టడీలో ఉన్న ఆయనకు గత ఏడాది ఆగస్టులో సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. త్వరలో జరగనున్న ఎన్నికల్లో జాంగ్‌పురా నుంచి ఆయన పోటీ చేస్తున్నారు.



## మండల స్థాయి కబడ్డీ పోటీలు



### ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి జనగాం ప్రీమియర్ లీగ్ సీజన్ 2 కబడ్డీ పోటీలను బిఆర్ఎస్ నాయకులు గుడిమల్కాపూర్ మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యం తోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్రి నర్సింహ,గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్ జనగాం ప్రిమియరి లీగ్ సీజన్ 2(జేపీఎల్) వ్యవస్థాపకులు బైకని సైదులు,బిఆర్ఎస్వై మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్,నాయకులు గడ్డం ముత్యాలు, తండ యాదయ్య,గడ్డం అంజయ్య,గడ్డం స్వామి,అనిల్,సాయి కుమార్,ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో అదనపు నియంత్రిక ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో బండి నాగేశ్వరావు పొలం వద్ద రైతుల కోసం అదనపు నేను త్రిక నియంత్రిక ఏర్పాటు చేసినారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యుత్ శాఖ డిఇ డి ఈ నంబూరి రామారావు మాట్లాడుతూ రైతులు అధిక ఓల్టేజ్ వలన రైతుల ఇబ్బంది పడకుండా అదనంగా నియంత్రికలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఆయన తెలిపారు. రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏడి తిలక్, విద్యుత్ ఏఈలు శ్రీధర్, ఉమామహేశ్వరి ,విద్యుత్ లైన్మెన్ రమేష్ ,విద్యుత్ సిబ్బంది ,రైతులు బండి అనిల్ కుమార్, ఎరదేశి గోపాల్ రావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్న పందిళ్ళపల్లి, మత్కేపల్లి గ్రామ రైతులు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చీకటి నుండి వెలుగు వైపు రూపుదిద్దుకుంటున్న పందిళ్ళపల్లి టు మత్కేపల్లి బీటీ రోడ్డు నిర్మాణం. మరో మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి ఈ రోడ్డు.. గుట్టలు, పొదలు, రోడ్డు వెంబడి కంప, చినుకు పడితే చిత్తడి, పంటచేలుకు వెళ్లాలంటే గంట ప్రయాణం, టూవీలర్ మీద వెళుతూ ఎక్కడ క్రిందపడతామో తెలియని భయం వీటన్నిటిని దాటు కుంటూ సుమారు 300 మంది రైతుల సంతోషంతో రూపుదిద్దుకుంటున్న 8 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణం, రైతన్నలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీటీ రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్న పందిళ్ళపల్లి ,మత్కేపల్లి గ్రామ రైతులు. ఈ రోడ్డు రైతన్నకే మాత్రమే కాకుండా పందిళ్ళపల్లి, బొప్పారం, మత్కేపల్లి, తిరుమలాపురం,తిమ్మినేనిపాలెం, వల్లాపురం గంధసిరి, పెద్దమండవ గ్రామాల ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన భట్టి విక్రమార్క కి సహకరించిన నందిని భట్టి విక్రమార్క కి చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న పందిళ్ళపల్లి, మత్కేపల్లి గ్రామ ప్రజలు.

## ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుపల్ రిపోర్టర్ గజం శ్రవణ్



నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం గట్టుప్పల్ ఆరు గ్యారెంటీల పథకాలతో ప్రజల కలను నెరవేర్చనున్న కాంగ్రెస్ ప్రభుత్వం. టిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు.. గట్టుప్పల్ మండల మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ గట్టుప్పల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్బాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్ద కాలం బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు రేషన్ కార్డు కూడా ఇవ్వని గత ప్రభుత్వం. ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొడుతున్నారు ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు గ్రామసభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారులు సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు. 6 గ్యారంటీలతో ప్రజల కలను నెరవేర్చనున్న ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధి చేకురు తుంది ప్రతిపక్ష నాయకులు ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు ప్రజలని అమాయకానికి గురిచేసి గొడవలకు దారి తీస్తున్నారు అటువంటి వారికి ఖబర్దార్ అని హెచ్చరించారు.

## కాంగ్రెస్ మండల నాయకులు పోలేపాక రామచంద్రు తండ్రి బిక్షం మృతి

### ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల జర్నలిస్టు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలేపాక రామచంద్ర తండ్రి పోలే పాక బిక్షం మరణించడం జరిగింది. అతని పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. మద్దిరాల మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు. మాజీ జెడ్పిటిసి మాన్ సింగ్, గానుబండ మాజీ ఎంపీటీసీ, తుంగతుర్తి మహిళా మండల అధ్యక్షురాలు పులి సత్యమ్మ ముత్తయ్య, గానుగబండ గ్రామ శాఖ అధ్యక్షులు జలంధర్, వెంకన్న, గుండగాని సోమయ్య, సతీష్, సుధాకర్, సత్యం, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## పసునూర్ మోడల్ స్కూల్ ముందు పిల్లలు నడవలేని పరిస్థితి

### మోకాలు లోతు బురదలో నుంచి నడవలేక విద్యార్థుల అష్ట కష్టాలు

### పలుమార్లు వార్త కథనాలలో వచ్చిన స్పందించని పాలకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



నాగారం మండల కేంద్రంలోని పసునూరర్ స్టేజి వద్ద మోడల్ స్కూల్ ముందు రోడ్డు పస్తాల నుండి వచ్చే స్కూల్ పిల్లలు మోకాళ్ళ లోతు బురద గుంటలలో నడుచుకుంటూ రావాలంటే జారి బురదలో పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు పాలకులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. విసిగిపోయిన పిల్లలు అట్టి బురద గుంతలు పుడ్చడానికి మేము కూడా మా వంతు సహాయం చేస్తామని మోడల్ స్కూల్ పిల్లలు ముందుకు వచ్చి కొంత మొత్తం సమాకుర్చడం జరిగింది. దానితో ఈ సమస్యకు పరిష్కరించాలని పస్తాల యూత్ యువకులకు ఆ మొత్తాన్ని అందచెశారు.యూత్ పిల్లలు సహాయ సహకారులు అందిస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని మోడల్ స్కూల్ పిల్లలు వేడు కుంటున్నారు.

## నలపరాజు సహదేవ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం టిఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ తండ్రి నలపరాజు సహదేవ ఇటీవలే మరణించడంతో వారి స్వగ్రామం సర్వేల్ కి వెళ్లి చిత్ర పటానికి పులమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మర్రిగుడం మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి. చిమిర్యల మాజీ సర్పంచ్ దొనురి జైపాల్ రెడ్డి తదితరలున్నారు పాల్గొన్నారు.



## అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి రావాలంటూ ఎమ్మెల్యే పోచారంకు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా సదాశివ్ నగర్ అయ్యప్ప స్వామి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడానికి సదాశివ నగర్ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు వారి మిత్రబృందం , శుక్రవారం పోచారం శ్రీనివాస్ రెడ్డిహారాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు కి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఫిబ్రవరి మూడవ తేదీన సదాశివ నగర్హా మండల కేంద్రంలో హరిహరి అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన బౌద్ధ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని సదాశివ్ నగర్ అయ్యప్ప ఆలయ కమిటీ విజ్ఞప్తి చేశారు.

## బోర్ల ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని బొర్లం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రాజు సందర్శించారు. విద్యార్థిని, విద్యార్థులకు మంచి విద్యను అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం, తదితరఅంశాలను ప్రధానోపాధ్యాయుడు రమణను అడిగితెలుసుకున్నారు .ఆయన వెంట బాన్సువాడ మండల విద్యాధికారి పి.నాగేశ్వరరావు తోపాటు ఉపాధ్యాయులుఅయ్యల సంతోష్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులున్నారు.

## సర్వేల్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన గ్రామ సభ..

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్




యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన గ్రామా సభ ఎంపీఓ నరసింహా రావు, నారాయణపురం మండలం స్పెషల్ ఆఫీసర్ జయ శ్రీ, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడి నరసింహా రావు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ బి.చంద్ర శేఖర్, ఏఈఓ ఎస్ నవ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, కరోబర్ భాస్కర ఈశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబీర్ , ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామంలో వివిధ హోదాలో ఉన్న గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
25-01-2025


# కాంగ్రెస్ పాలనలోనే రికార్డు పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)..

రాష్ట్రానికి గేమ్ చేంజర్గా మారిందన్నారు. దావోస్‌లో తెలంగాణ పెవిలియన్ వద్ద పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ కంపెనీలు పెద్ద ఎత్తున క్యూ కట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత రికార్డు స్థాయిలో లక్షా 78 వేల 950 కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.25,750 కోట్ల పెట్టుబడులు రాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ.2 లక్షలకుపైగా పెట్టుబడులు తీసుకొచ్చిందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో పెట్టుబడులు నాలుగు రెట్లు పెరిగాయన్నారు. దావోస్‌లో 16 సంస్థల పెట్టుబడుల ఒప్పందంతో యువతకు 50 వేలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ముందు చూపుతూ రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణం, నగరంలో మెట్రో విస్తరణకు అధిక ప్రాధాన్యతనివ్వడం కూడా తెలంగాణలో పెట్టుబడులకు కంపెనీలు ఆసక్తి చూపాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామిక వేత్తల దృష్టిని ఆకర్షించిందన్నారు. పెట్టుబడులను ఆకర్షించడంలో ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కీలకంగా ఉందన్నారు. భారీగా పెట్టుబడులు రావడంతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ 'భూం' వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఫోర్త్ సిటీలోకి పెట్టుబడులు రాబోతున్నాయని గేమ్ ఛేంజర్గా తెలంగాణ మారబోతోందని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అంటే అభివృద్ధి, సంక్షేమమని, రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిన కెసిఆర్, ఫాంహౌస్‌కు పరిమితం అయ్యారన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో వచ్చిన పెట్టుబడులు రూ.25 వేల కోట్లే అని, రెండేళ్లలోనే లక్షా 78 వేల కోట్లు తెచ్చింది తమ ప్రభుత్వమని ఆయన ఉద్ఘాటించారు. కళ్లు ఉండి చూడలేని పార్టీ ప్రతిపక్షం అని ఆయన మండిపడ్డారు.

### తమ కమిటీకి మూడో కన్ను ఉంది

పటాన్ చెరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వర్సెస్ కాటా శ్రీనివాస్ వర్గాల మధ్య రచ్చపై పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డి ఫొటో విషయంలో మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడిన వ్యాఖ్యలతో పాటు క్యాంపు కార్యాలయంపై దాడి ఘటనపై కూడా పార్టీ ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలిస్తుందన్నారు. తమ కమిటీకి మూడో కన్ను కూడా ఉందని అన్ని చూస్తున్నామని ఆయన చెప్పారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన చోట పాత, కొత్త నేతల మధ్య ఇబ్బంది ఉన్నమాట వాస్తవమని ఆయన అంగీకరించారు. మూడు రోజుల్లో క్లారిటీ వస్తుందని, పార్టీ కార్యకర్తల పై కేసులు పెట్టే అంశంపైనా కమిటీ పరిశీలిస్తుందన్నారు. ఇబ్బందిని తొలగించేందుకు పార్టీ



ప్రయత్నాలు చేస్తోందన్నారు. పార్టీ నియమించిన కమిటీ నివేదిక ఇచ్చాక దానిపై ఏ చర్య తీసుకోవాలో అది తీసుకుంటామన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పిసిసి చీఫ్ వెల్లడించారు.

### గ్రామ సభల విషయంలో అపోహలు వద్దు

గ్రామ సభల విషయంలో అపోహలు వద్దని పిసిసి అధ్యక్షుడు స్పష్టం చేశారు. నిజమైన పేద వారికే లబ్ది కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, యూత్ కాంగ్రెస్ గొడవలో ఉన్న వారికి షోకాజు నోటీసులు ఇచ్చామన్నారు. కచ్చితంగా తగిన చర్యలు ఉంటాయని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక పైన కసరత్తు మొదలైందన్నారు. జాబితాను రెడీ చేసి హై కమాండ్‌కు పంపిస్తామన్నారు. త్వరలో అభ్యర్థిని ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. వచ్చే బుధవారం నుంచి మంత్రులతో ముఖాముఖీ ఉంటుందని, బిజీ షెడ్యూల్ వల్ల కొన్ని రోజులు గ్యాప్ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# నలపరాజు సహదేవ చిత్ర పటానికి నివాళులర్పించిన జాజుల శీనన్న

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం టిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ తండ్రి నలపరాజు సహదేవ ఇటీవలే మరణించడంతో వారి స్వగ్రామం సర్వేల్ కి వెళ్లి చిత్ర పటానికి పులమాల వేసి నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న వారితో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు వీరమాల్ల వెంకటేశం గౌడ్, మాజీ సర్పంచ్ల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సూర్వి యాదయ్య గౌడ్, బిసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమాల్ల కార్తిక్ గౌడ్, సూర్వి లింగుస్వామి,కట్కూరి శ్రీకాంత్, గుండు లింగ స్వామి, గురిజి నరసింహ, జాజూల వెంకటేష్, భాస్కర్, బోయ చందు తదితరులున్నారు.

# సత్యవతి రాథోడ్ ప్రత్యేక చొరవతో మంజూరు

## సీఎంఆర్ఎఫ్ చెక్కు లబ్ధిదారుడికి అందించిన బొమ్మకంటి వెంకట్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి



చిన్నగూడూర్ మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన గుడిసె వెంకటేశం గారు ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. వెంకటేశం ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని వారి కుటుంబానికి రూ.60 వేల సీఎంఆర్ యఫ్ చెక్కు మంజూరు చేయించిన మాజీ మంత్రి,ఎమ్మెల్సీ శ్రీమతి సత్యవతి రాథోడ్, నేడు సత్యవతి రాథోడ్ ఆదేశాలతో వెంకటేశం ఇంటికి వెళ్లి సిఎం ఆర్ యఫ్ చెక్కు అందించిన చిన్నగూడూర్ మండల టిఆర్ఎస్ నాయకులు బొమ్మకంటి వెంకట్ గౌడ్,మాజీ 3వ వార్డ్ మెంబర్ కుర్రె సోమన్న,యూత్ ప్రెసిడెంట్ జడిగల సైదులు,వైస్ ప్రెసిడెంట్ బొడ్డు వెంకటేష్,రాసమల్ల వెంకన్న, బొమ్మకంటి రామచంద్రయ్య,బొడ్డు నరసయ్య,బొడ్డుపల్లి శ్రీనివాస్, నక్క వెంకన్న, మారిపెద్ది శ్రీను,బొమ్మకంటి శ్రీను తదితరులు

# 20లక్షల ఇండ్లు ఇవ్వండి..

(మొదటి పేజీ తరువాయి)..

రూ.488 కోట్ల అంచనా వ్యయంతో తొమ్మిది ప్రాజెక్టులకు సంబంధించి విద్యుత్ సరఫరా, నెట్‌వర్క్ బలోపేతం కోసం కేంద్రానికి నివేదికలు పంపామనీ, వాటికి ఆమోదం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీం (ఆర్డీఎస్ఎస్)లో తెలంగాణ డిస్కమ్‌లను చేర్చాలన్నారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఈసీ) ఇచ్చిన రుణాల వడ్డీ రేట్లను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలో నూతన పునరుత్పాదక ఇంధన కేంద్రాల నిర్మాణానికి రెండేండ్లు సమాయం పడుతుందనీ, అందువల్ల ఆర్‌పీపీఓ లక్ష్యాలు చేరలేదంటూ విధించే జరిమానాలను మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్, ప్రజాసంబంధాలు) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### సీఎంకు కేంద్రమంత్రి అభినందనలు

దావోస్ ప్రపంచ వాణిజ్య సదస్సులో రాష్ట్రానికి రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు




సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అభినందించారు. దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని ప్రధానమంత్రి లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. దానికోసం కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

# హరీశ్‌వి దగుల్బాజీ మాటలు

(మొదటి పేజీ తరువాయి)..

### సీతారామ ఎత్తిపోతలలో ప్యాకేజీ-2 తిరస్కరణ

సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజీ-2 కింద ప్రతిపాదించిన రూ.172 కోట్ల పనులను కమిషనర్ ఆఫ్ టెండర్స్(సీవోటీ) తిరస్కరించింది. ప్యాకేజీ-2 పనులకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్‌కు పూర్వానుభవం లేనందున ఈ నిర్ణయం తీసుకుంది. ఇక ప్యాకేజీ-1లో రూ.369 కోట్లతో చేపట్టే పనులతో పాటు రూ.56 కోట్లతో ఎస్కేప్ రెగ్యులేటర్ పనులను పక్కనపెట్టింది.

# సిఐడికి కిడ్నీ రాకెట్ కేసు

హైదరాబాద్: అలకనంద హా స్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ కోసం కేసును సీఐడీ కి అప్పగించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించా రు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వెం టనే విడుదల చే యాలని ఆరోగ్య శాఖ కార్యద ర్శి క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించా రు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదని హెచ్చరించారు. ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నామని తెలిపారు.కేసుతో సంబంధం ఉన్నవాళ్లందరిని కఠినంగా శిక్షించాలని, ఇందుకు అవసరమైన అన్ని ఆధారాలను సేకరించాలన్నారు. నగరంలోని అలకనంద హాస్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం తన నివాసంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నిపుణుల కమిటీ ఇచ్చిన ప్రిలిమినరీ రిపోర్ట్‌ను మంత్రి పరిశీలించారు. అలకనంద హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా సర్జరీలు జరిగాయని అధికారులు మంత్రికి వివరించారు. మన రాష్ట్రంతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉందన్నారు. అమాయకులు, అత్యంత నిరుపేదల ఆర్థిక దుస్థితిని ఆసరాగా తీసుకుని, వారిని మభ్యపెట్టి కిడ్నీల డొనేషన్‌కు ఒప్పిస్తున్నారని పేర్కొన్నారు. అలకనంద హాస్పిటల్‌లో తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళల నుంచి కిడ్నీలు తీసుకుని, కర్ణాటకకు చెందిన వారికి అమర్చారని అధికారులు తెలిపారు. అలకనంద హాస్పిటల్‌ను సీజ్ చేశామని, హాస్పిటల్ ఓనర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రికి వివరించారు. ఈ కేసులో లోతైన విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ వ్యవహారం గురించిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గతంలో ఇలాంటి కేసు కేరళలో నమోదైన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గతంలో జరిగిన వ్యవహారాలకు, ప్రస్తుత కేసుకు ఏమైనా సంబంధం ఉందా అన్నది ఆరా తీయాలని దిశానిర్దేశం చేశారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అక్రమాలలో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర ఉన్నట్టు గతంలో వచ్చిన ఆరోపణలను గుర్తు చేసిన మంత్రి, ఆ దిశగా కూడా విచారణ జరపాలని ఆదేశించారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జరుగుతున్న శస్త్ర చికిత్సలపై నిఘా ఉంచాలని చెప్పారు. గర్భిణుల వివరాలను నమోదు చేస్తున్నట్టుగానే, ఇతర్ సర్జరీలకు సంబంధించిన వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. హాస్పిటళ్లకు అనుమతులు ఇచ్చేటప్పుడు, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసేటప్పుడు అన్ని వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని సూచించారు.

# మూసీ ప్రక్షాళనకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)..




పీపీఏ పద్ధతిలో మరో 75 కిలో మీటర్ల మెట్రోలైన్ విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయాలన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటా మేరకు సంక్షేమ పథకాలు, నిధులు తెచ్చేందుకు కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు. అంతకు ముందు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం శంషాబాద్ విమానాశ్రయంలో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్‌ను మంత్రికి పొంగులేటి స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఇద్దరు కలిసి కరీంనగర్ జిల్లా పర్యటనకు వెళ్లారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వచ్చిన తర్వాత నిర్వహించిన సమావేశంలో మంత్రి పొంగులేటి.. గృహ నిర్మాణ శాఖ, గృహ నిర్మాణ సంస్థల అంశాలను ప్రస్తావించారు. "తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకనుగుణంగా గత పదేళ్లలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం (2.0) కింద కనీసం 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి"అని మంత్రి పొంగులేటి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం గృహనిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. కాంగ్రె స్ ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 26 జిల్లాల్లోని 6,867 గ్రామాలను ఇటీవల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కిందికి తెచ్చామని, వాటిని కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో చేర్చాలని కోరారు.



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళి

మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, సీఎఫ్ఐ చైర్మెన్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో 47వ ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా అండర్-19 టీ20 డే - నైట్ క్రికెట్ ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలే మ్యాచ్‌కు టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరైయ్యారు. మొదటి మ్యాచ్ లో తలపడనున్న హైదరాబాద్, తమిళనాడు జట్ల ఆటగాళ్లను కరచాలనంతో టీమ్ సభ్యులను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పరిచయం చేసుకున్నారు. అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి వెంట మాజీ పీసీసీ వి.హనుమంతు రావు, శాప్ చైర్మన్ శివసేన రెడ్డి, ఫిషరీస్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ ,ఎమ్మెల్సీలు తదితరులున్నారు. టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999